## కాలమ్ దాటని కథ

సుబ్బయ్య కవిత అచ్చయింది.

తర్వాతి సంచికలో వెంకయ్య ఆ కవితలోని మంచివి మెచ్చుకుంటూ దోషాల్ని కూడా ఎత్తి చూపాడు.

సుబ్బయ్య ప్రతి విమర్శ చేశాడు.

వెంకయ్య వూరుకోలేదు.... మళ్ళీ ధ్వజమెత్తాడు.

ఇలా సుబ్బయ్య. వెంకయ్యల వాదోపవాదాలతో.... అభిమానుల ఆక్రందనలతో విసిగెత్తిపోయిన సంపాదకుడు—

"ఇక ఈ చర్చకి ఫుల్‌స్టాప్ పెట్టేస్తున్నాం" అనేశాడు.



## కొత్త "తామర"

ఓనాడు సుబ్బయ్య హుటాహుటిన మా ఇంటికి వచ్చి "ఏమోయ్ నా కవితపై వచ్చిన వాద ప్రతి వా దా లు ఫా లో అయ్యావా" అన్నాడు.

"ఫాలో అవక పోవటం ఏమిటి! నేనే-కాదు......ఏ బస్సులో చూ సి నా .... ఏ సభలో, గోష్ఠిలో చూసినా మీ వాదోపవాదాలమీదే చర్చలు" అన్నాను.

"చూశావా. మన పేరు ఎలా పాకిపోయిందో" అన్నాడు గర్వంగా.

"ఇంతకీ ఆ వెంకయ్య ఎవరండీ" అన్నాను ఉత్సుకతతో.

"వెంకయ్యా లేడూ గింకయ్యా లేడు. నేనే వెంకయ్య పేరు పేరు ఫిరాయించేవాడ్ని."

"మరి వెంకయ్యది గుడివాడ అని పడింది"

"మా అబ్బాయిచేత రాయించి గుడివాడలో పోస్టు చేయించేవాడ్ని."

నాకింక మాట రాలేదు!

—ద్వా.వా. శాస్త్రి

చర్చించలేదు.

సిగిరెట్టు తీసి కాలుద్దామనుకున్నాడు. కాని దానిని విసిరేశాడు.

మూర్తి! మూర్తి!! మూర్తి!!!

తన తమ్ముడొక్కడే ఈపనిలో మాటకు నిలబడవలసినవాడు. అతనికి తను బలరాముడిలా సహాయం చేయడానికి సర్వసన్నద్ధుడైనాడు.

యాయి చేతిలో పెట్టాడు.

మొదలియారు చేతులు రెండూ జోడించాడు.

"ఈ సాబ్ చాల పెద్దవాడు. ఇతని సామాన్లన్నీ లగేజి రూములో పెట్టించాను. అతనికి కావలసిన సదుపాయాలన్ని చేస్తున్నాను. అటువంటి నాకే ఇతను ఉద్యోగం పీకించేస్తానన్నాడు. ఇంకేం చెయ్యను."

## 1-18 శనివారం- రాత్రి- 11 గంటలు- గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్

రామేశ్వరసింగ్ మీసంతిప్పుతూ ఏసీ కోచ్ ఇన్చార్జితో కూపే డి' ముందు నిలబడ్డాడు. శంకర్ రెండు పళ్ళ బుట్టలను పట్టుకొని అతని వెనుకనున్నాడు. కోచి ఇన్చార్జి మొదలియారు కూపే తలుపుమీద మూడోసారి కొట్టాడు.

"రజియా బీగమ్ కోసం పండ్లు తెచ్చారు సార్! తలుపు తెరవండి!"

జస్బీర్‌సింగ్ చాల సులువుగా చెప్పాడు.

రజియా బీగమ్ పేరు వినగానే కూపే తలుపులు ఆటోమాటిక్‌గా తెరుచుకుంటాయి. నవ్వుతూ కుమారరాజా రామేశ్వరసింగ్‌ని లోపలికి పిలిచి, సుల్తానా ఎలా ఉందని కుశల ప్రశ్నలు వేస్తాడు. అక్క రజియా కోసం సుల్తానా ఆపిల్ పళ్ళు పంపించిందని చెప్తే, అతను ఎగిరి గంతేసి ఏమీ ఆలోచించకుండా ఒక పండు చటుక్కున కొరికి తినేస్తాడు. అప్పుడే చేయవలసిన పని చేయాలి. ఒకరు మాట్లాడుతుంటే, రెండవ వాళ్ళు పని ముగించాలి.

కాని కథ అడ్డం తిరిగింది.

"యూ! బ్లడీ ఇన్చార్జి! డోంట్ డిస్టర్బ్ మీ!" లోపల నుంచి కుమారరాజా ఉరుముతున్నాడు. చిత్రలేఖ ఒంటి మీద నున్న చిన్న ట్రయాంగులర్ స్ట్రిప్ రావడమా, మానడమా అని సందేహిస్తున్నది. మంచి ఉద్రేక పరిస్థితులలో ఈ గొడవేమిటి- చిత్రలేఖ ఏమి తోణకలేదు- సంగీతానికి అనుగుణంగా, పిరుదులనొకసారి విదలించింది.

అటువంటి వేళ మళ్ళా నాలుగోసారి తలుపుమీద చప్పుడు.

ఉన్న త్రిభుజాకారమైన ఆచ్ఛాదం రాలిపోయింది. చిత్రలేఖ శరీరం ఆ సంగీతంలో మెలికలు తిరిగిపోతున్నది.

"యూ బాస్టర్డ్! గెటవుట్!-నీ ఉద్యోగం పీకిం చేస్తా మరోసారి తలుపుమీద కొడితే!" ఉరిమాడు కుమారరాజా!

రామేశ్వరసింగ్ హిప్ పాకెట్‌లోంచి ఒక ఇరవై రూపాయల నోటు తీసి మొదలియారు చేతిలో పెట్టాడు.

రామేశ్వరసింగ్ మెదడులో ఒకమెరుపు.

"దాదా! ఈ రెండు బుట్టలూ అతని సామాను దగ్గిర పెట్టు. పొద్దున్న వీలు చూసుకొని అందజేయవచ్చు" అన్నాడు అతను.

"అయితే పద! లగేజి రూములో పెడుదుగాని."

వాళ్ళు ముగ్గురూ మొదలియారు గదిదాటి తలుపు తోసుకొని లగేజి రూము దగ్గిరకు వచ్చారు. కొలాప్సబిల్ గేటు మూసి, దానికి ఇనుపగొలుసు కట్టి, తాళం వేసుకొని ఒక నల్లటి మనిషి, క్రిందనో రగ్గు వేసుకొని పడుకున్నాడు. లోపల కాంతి హెచ్చుగా ఉంది. ఎడమ చేతివేపు అడుగున పింక్ కలరు కాగితంపై ఆకు పచ్చని రిబ్బను కట్టిన గిఫ్ట్ పార్సెలు ఎయిర్ కండిషనర్ గేజి పానల్ వెనుకనుంది. దానిని చూడగానే రామేశ్వరసింగ్‌కి ప్రాణంలేచివచ్చింది. అప్రయత్నంగా కుడిచేయి మీసం మీదికి పోయింది.

"జంబులింగం! జంబులింగం!!"

మొదలియారు ఇనుప తలుపు మీద కొట్టి మేనల్లుడిని లేపాడు.

జంబులింగం కళ్ళు నులుపుకుంటూ లేచాడు.

మొదలియారు అరవంలో మాట్లాడాడు. జంబులింగం తలుపు తెరిచాడు.

"ఆ సామాను దగ్గిర ఈ బుట్టలు కూడా పెట్టండి. పొద్దున చెప్తాను. జంబులింగం! వీళ్ళు బండి ఆగగానే దిగిపోతారు. నేను పోయి పడుకుంటాను."

మొదలియార్ చేతిలో యిరవై రూపాయల నోటు బ ల వం తా న ఉంచాడు. రామేశ్వరసింగ్.

"దాదా! బండి ఆగగానే మేము దిగిపోతాం. నీ ఉపకారానికి ధన్యవాదాలు"....

రైలు గ్వాలియర్ అవుటర్ సిగ్నల్ వద్ద ఆగిపోయింది. ఏ సీ కోచ్ నుంచి రామేశ్వరసింగ్, శంకర్ దిగివెళ్ళిపోయారు.

(సశేషం)